

## ఇక రంగంలోకి..

2వ పేజీలో...

# కేసీఆర్

### పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్

హైదరాబాద్, యదార్థవాది ప్రతి నిధి, జనవరి 20: తుంటి ఎముక సర్జరీతో కొద్ది రోజులుగా విశ్రాంతి తీసుకుంటోన్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వచ్చే నెల నుంచి పార్టీ కార్యకలాపాల్లో యాక్టివ్ గా పాల్గొంటారని తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, ఆత్మ స్థైర్యం నింపేలా జనంలోకి రావాలని ఆయన భావిస్తున్నారు. తన పుట్టినరోజైన ఫిబ్రవరి 17న మళ్లీ ప్రజల్లోకి రావాలని ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం.



2వ పేజీలో...

## అయోధ్యలో భద్రత

# కట్టుదిట్టం

### ఉగ్రమూకల హెచ్చరికలతో మూడంచెల భద్రత

అయోధ్య, : అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా 22న మధ్యాహ్నం ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. వేలాది మంది అతిథులు హాజరవనున్నారు. అయోధ్యలో ఉగ్రదాడి జరగొచ్చనే నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఉత్తరప్రదేశ్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఆలయం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. అయోధ్య రాములోరి ఆలయం వద్ద స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్), సీఆర్పీఎఫ్, ప్రొవిన్షియల్ ఆర్మ్‌డ్ కాన్స్టేబ్యూలరీ (పీఏసీ), ఉత్తరప్రదేశ్ సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారు.



2వ పేజీలో...

### బిఆర్ఎస్‌ను బొందపెట్టి

# తీరుతాం

### పులి బయటకు వస్తే బోనులో పడేస్తాం

### కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ గట్టి కౌంటర్



2వ పేజీలో...

## సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే

# పరిష్కారం

### భారతీయ మూలాలున్న ఎంపీలతో రేవంత్ రెడ్డి భేటీ

### పలు సమస్యలపై వారితో చర్చించిన సీఎం

హైదరాబాద్, : యదార్థవాది ప్రతి నిధి, జనవరి 20: లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటీష్ పార్లమెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజాస్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠపరచడమే అత్యవసరం...'అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలో జరిగిన సమావేశంలో లేబర్ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది.



## అన్నిరంగాల్లో అభివృద్ధి

# బిజెపి లక్ష్యం

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

2వ పేజీలో...






## ఈనెల 25న జాతీయ ఓటరు

# దినోత్సవం

### అదేరోజు జెఎన్‌టియులో అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై హాజరు

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 20: రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాలకు -ఓటింగ్‌కు మించినదేది లేదు, నేను తప్పక ఓటేస్తాను అనే అంశాన్ని ఎంపిక చేశారు. కూకట్‌పల్లి జెన్‌టీయు ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈకార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైతారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థలు మొదలైన వాటిని కూడా భాగస్వాములను చేయాలని, ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల..

2వ పేజీలో...

## వందమీటర్ల లోతు పాతిపెట్టుడు సంగతి తరవాత

### ముందు వందరోజుల్లో హామీలు అమలు చేయండి

### రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు

### సోనియా ఇంటికి బిల్లులు పంపండి

### హైదరాబాద్, సికింద్రాబాద్ సమీక్షలో కెటిఆర్




Scanned with OKEN Scanner

